
కథ



# "ఒరేయ్-ఒరేయ్"

-కొర్రా జగన్నాథశాస్త్రి

"జగన్నాథం".....

కామశాస్త్రిగారి మనవడు....

"చదవడు....చదివినట్టు కనిపించడు.. ఎప్పుడూ బాదంచెట్టుమీద....ఇళ్లపైకప్పుల మీద....గోడలమీద.....

అందుకే..... క్లాసులో అమ్మాయిలు అనేవారు...జగన్నాథాన్ని ఆంజనేయుడి తోకా..అని.....

చదవడు.... రాసెయ్యడమే సైలెంటుగా.. మాస్టారు చెప్పేటప్పుడు చెవులు రిక్కరించి వింటాడు.... పాలేరు పెళ్ళాం పిడకలు చేస్తుంటే... లచ్చితో పాటు పేడ కుమ్మేసేవాడు...మేస్త్రి గోడ కడుతుంటే.... అడుసు తొక్కేవాడు.... దమ్ముల్లో పట్టె తోలేవాడు, తల్లికి వంటలో సాయం... అద్దెల కున్నవాళ్ల చంటిపిల్లలకు తనే నీళ్లు తోడి... ఒల్లుతోమి నీళ్లు పోసేవాడు.... తుడిచేసి పౌడరు రాసి వాళ్లఅమ్మలకిచ్చేసేవాడు..... మరి తరు వాతవి చేయలేడు కదా మరి. అలాగే అంటే ఆడాళ్లంతా... "అల్లరి పిల్లాడా" అనేవారు పదేళ్ల జగన్నాథాన్ని.

జగన్నాథం మీద ఈగవాలనిచ్చే వారు కాదు ఊళ్లో ఎవ్వరూ....

పెద్ద పంతులూ పెద్దపంతులూ అంటూ ఎంతో ముద్దుగా చూసే వారు. క్లాసులో పిల్లలు కూడా.. "ఒరేయ్" అనేవారు కాదు... అందరిలాగే తననీ అందరూ "ఒరే" అంటే బావుణ్ణు అనుకునేవాడు... ఒక్కొక్కసారి పెద్దరుగులు మీద "పాతాళభైరవి బొమ్మంటించిన" స్తంభాన్ని కావలించుకొని ఆలోచనల్లో పడిపోయేవాడు...

ఆటల్లో కూడా తనని ఎవరో "ఒరేయ్" అంటంల్లేదు... నక్కావాళ్లి దనుం... కూసు నాగేశ్వరరావు... చాగంటి వెంకట్రావు... గొట్టెల చెల్లారావు....జంగం.... అందరూ తనని... "ఏవయ్యా జగన్నాథం అంటారు.... వాళ్లయిళ్లకి వెళ్తే.... వాళ్లఅమ్మలు, అక్కలు, తండ్రులు... అందరూ.... ఒరేయ్ అబ్బాయిగారికి కాలు

తగులిద్దిరా సూసుకో.... "అబ్బాయిగారూ...మీరు ముక్కాలిపీటమీద కూకోండి అనేవారు..ఎవరూ మంచినీళ్ళివ్వరు... మజ్జిగకు అంటులేదట మజ్జిగ యిచ్చేవారు....

తిరిగొచ్చేసేటప్పుడు...."అబ్బాయిగారు ఉంటావండి...' అనేవారు.

తనతోటి ఆడుకోడానికి ఎవరూ ఈ యింటికి రారు... "ఏం...ఎందుకని?"...

డాక్టరుగారింట్లోలా... భయంకరమైన కుక్కలు లేవే.... అమ్మా.... నాయినమ్మ గయ్యాళీలు కారే....ఎవర్నీ విసుక్కోరే....

అంతేనా... స్నేహితులతో తను... నేరేడు పళ్లు, మామిడిపిందెలు, కందికాయిలు కోసుకోవ డానికి వెళ్తే.....అందర్నీ తరిమేసినా...తనకి ఏదో ఒక పండో,కాయో ఇచ్చి పంపేవారు రైతులు....

"ఏమిటిది?...ఎందుకిలా...."?

ఒకరోజు... చాకలి సాంబయ్య తనని భుజాల మీద ఎక్కించుకొని జారుడు బల్ల దాకా మోశాడు....

సాంబయ్యని తను వీపు మీద ఎక్కించు కొని నాలుగడుగులు వేశాడో లేదో గుర్రంబండి లోవరాజు....కంసాలి బ్రెమ్మం పరుగున వచ్చి సాంబయ్యని కిందకు తోసి చితకబాదేశారు... వాడు ఏడుస్తుంటే తనకి ఏడుపొచ్చేసింది.... లోవరాజు బ్రెమ్మం చూస్తుండగానే జగన్నాధం బుర్ర జారుడు బల్లకు బాదుకున్నాడు... రక్తం కారుతుంటే లోవరాజు, బ్రెమ్మం జగన్నాధాన్ని మోసుకుపోయి ఆస్పత్రిలో పడేశారు....

డాక్టరు ఏవో కేసు లు చూస్తున్న వాడల్లా పరుగు పరుగున వచ్చేశాడు.... జగ న్నాధం దగ్గరకు.

"డాక్టరు బాబూ... పాపకి ఊపిరాట్టం లేదండి బాబూ... పాపకి వైయిద్యం పూర్తి సెయ్యండి బాబూ''.... ఏడుస్తోంది బంగారమ్మ.

జగన్నాధం దిగ్గున లేచాడు.."డాక్టర్".... అరిచాడు.. వెళ్లండి ముందు ఆ అమ్మాయికి చూసి తరువాత నాకు.... లేకపోతే నే పారిపోతా.... అరిచాడు.....

డాక్టరు విఠలాచార్య లైవ్‌వర్కులా ఠక్కున వెనక్కి తిరిగాడు.

ఈ లోపున తువ్వాళ్లు తడిసిపోతున్నాయి రక్తంతో... జగన్నాధం సొమ్మసిల్లిపోయాడు....

స్పృహ వచ్చేటప్పటికి తుపీంచకట్టుతో ఇంట్లో ఉన్నాడు.

**ఒకరోజు** : మంగలి సత్తిలింగ క్షవరం చేస్తున్నాడు జగన్నాధానికి వేడ్నీళ్ల డేగిసాకి అల్లంత దూరంలో.... డేగిసాకి... జగన్నాధానికి మధ్యలో సత్తిలింగం....

సత్తిలింగం.... ఇలా ఎందరికో క్షవరం చేస్తావు నీకు వేళ్లు నొప్పి పెట్టవా?... అవును నీకెవరు క్షవరం చేస్తారు.... నువ్వా అతన్ని "ఏయ్ మంగలీ" అనే అంటావా?"

"అవును...కాదు... అ... అవును.... క...క క కాదు"

"చెప్పు సత్తిలింగం"

"బాబూ... అవును బాబూ..."

"తప్పుకదూ... అతను బాధపడడూ..."ఏమండీ మంగలిగారూ... లేదా.... అతని పేరుతో పిలవాలి కదూ..

''బాబూ... మీరు.... అందరి.... కాదు... అం....దరి కన్నా పెద్దోరు అవుతారుబాబూ.. భగవంతుడు మీకు ఆయిర్దాయం ఇవ్వాలి బాబూ... మీరు నూరేళ్లు బతకాలి బాబూ.

"ఎందుకు సత్తి లింగం... నువ్వు బతకవా? ...అమాయ కంగా అడిగాడు" జగన్నాధం..

*******

ఏమిటిది?...ఎందుకిలా...?...

దొరగారి పెద్దరుగుల దగ్గిర

**కేకి యన్. దరువాల**

1984లో సాహిత్య అకాడమి బహుమతి పొందిన ఈ కవి భారతీయ గొంతును ఆంగ్ల సాహిత్యంలో ఆవిష్కరించిన విశిష్టత కలిగినవాడు. 3 దశాబ్దాల భారతీయ కవిత్వంమీద గ్రంథాన్నేకాక, అండర్ ఓరియన్ (1970) ఆపరేషన్ ఇన్ ఏప్రిల్ (1971), క్రాసింగ్ ఆఫ్ రివర్స్ (1976) అను మూడు కవితా సంపుటిలను వెలువ రించారు. గంగానదీ పరవళ్ళ పవిత్రత మీద ఈయన వ్రాసిన కవిత అనేక ప్రశంసలు పొందింది.

అందర్నీ ఉప్పుడట్టె ఆడుతు న్నారు. "ఒరేయ్... ఈ టైములో ఆడకండిరా... దేవోరి సత్తెమ్మొత్తది." అరు స్తున్న పెద్దకాపు....

పిల్లలు ఆడుకో డానికి.... దేవోరిసత్తెమ్మకి సం బంధం ఏమిటి?.... సత్తె మ్మంటున్నారు..... ఆడది కదా... మగపిల్లలతో ఆటలేమిటి?

అదే అడిగాడు అంగడి కొట్టు ఉప్పలపాటి వీర భద్రాన్ని...

"పంతులుగారూ... సత్తెమ్మంటే ఆడపిల్ల కాదు... అమ్మోరు...

''అమ్మవారు అయితే భయం ఎందుకు... అమ్మంటే తల్లి కదా... చదువుకోమంటుంది... అన్నం పెడుతోంది.... తప్పు చేస్తే తిడుతుంది అంతేనా?......

కోమటి రెండు చేతులూ ఎత్తేడు దణ్ణంపెట్టడానికి.... అంతదూరంలో దత్తుడుగార్ని చూసి ఆగిపోయేడు....

దత్తుడుగారు ఆఊర్లో... "కరపలో" మోతుబారి రైతు... జగన్నాధం తాత కామశాస్త్రుర్లు గారి అన్న కొడుకు....

"ఏవండీ తాతగారు ఇక్కడున్నారూ?"

"బాబయ్యా ఊళ్లో అందరూ నన్ను ఏవయ్యా...ఏవండీ...." అంటున్నారు.... నువ్వేనా "ఒరే..." అనవా? కళ్ల నీళ్లు తిరిగిపోతూ అడిగాడు బాబయ్యని....

లేదు తాతగారు... మిమ్మల్ని మీతాత ఒరే అనడం విన్నావా? మీనాన్న ఒరే అనడం విన్నావా? .... బాబయ్య మరో వీధిలో వాళ్లింటికేసి వెళ్లిపోయాడు.

దుఃఖం పెల్లుబికపోతోంది... అవును... నాన్న.. "జగన్నాధ్ తాతా...."అంటాడు..

**శివ్ కె. కుమార్**

కథా సంపుటిని, రెండు నవలల్ని, ఒక నాటకాన్నే కాక ఐదు కవితా సంపుటాలని వెలువరించిన శివ్ కె. కుమార్ కవిత్వాన్ని మానవ వ్యక్తిత్వ వికాస చరిత్రల్ని విప్పి చెప్పే సాధనంగా వాడుకొన్నాడు. మనిషి ఎదుర్కొనే అనేక సంఘర్షణలను సాహిత్యంలోని అన్ని రూపాలలోను ఆవిష్కరించాడు.

తాత...''పితాజీ.....'' అంటాడు

అమ్మ.....''బాబూ....'' అంటుంది.

తాతమ్మ....''శాస్త్రిగారూ...'' అంటుంది.

ఆవిడ భర్త పేరంట జగన్నా ధానిది.

ఎలా.... ఎలా... ఇంకెవరు ఒరే అంటారు తనని...

★★★★★★

ఎలాగైనా ఎవరిచేతనైనా "ఒరే" అనిపించుకోవాలి... జగన్నాధంలో పట్టుదల ఎక్కు వైంది.....

పోనీ.... ఎవరి దొడ్లోకైనా దూకి కాయలు కోస్తుంటే.... ఎవడ్రా వాడు అని అరుస్తారు గా....

అంతే క్షణం ఆలోచించలేదు... దొంగగా నక్కి నక్కి పోలిశెట్టి భద్రం ఇంటి వెనకాలకు చేరాడు.... గోడవార నక్కి నించున్నాడు.. జామకాయలు కోస్తే ఎవల్లో ఒకళ్లు చూడరా అని... చెట్టుకేసి నడుస్తున్నాడు.

ఒక్కసారిగా బుస్సుమంది పాము.. అంతే ...."అమ్మో" అంటూ అరిచాడు జగన్నాధం....

అంత క్రితం దొంగతనానికి దిగిన యిద్దరు దొంగలు జగన్నాధం అరుపుకి భయపడి గదిలోంచి బయిటికి దూకారు...వాళ్లు ముందు జగన్నాధం వెనుక... పరుగులు... జనం చూశారు... ఆ యిద్దర్నీ పట్టేశారు... రావులవారిగుడి పందింట్లో రాటకి కట్టేశారు ఇద్దర్నీ...

భలే అండీ పంతులుగారూ... చాలా యిళ్లలో దొంగతనాలు చేస్తున్న ఎదవల్ని మీరెలా గుర్తుపట్టారూ..... అరమైలు దీర్ఘం

"నా మొహం..." అనుకున్నాడు మనస్సు లో...

అయితే నేనిలా కుళ్లి కుళ్లి చావల్సిం దేనా... నన్నెవరూ "ఒరే...అనరాం? ....నా ఖర్మ....

చచ్చినా పెద్దింట్లో.... అదీ బ్రాహ్మణయింట్లో పుట్టను కాక పుట్టను..... పోనీ... చచ్చిపోతే
ఎక్కడ...ఎక్కడ...? ఎవరూ రక్షించని చోటు ఎక్కడ?!

ఓడలు...బళ్లు....బళ్లు...ఓడలూ అవడం అంటే యిదేనేమో?

బంధువర్గాల వల్ల.... తాతగారు పెట్టిన ప్రెస్ వల్ల ఆస్తులు హరించుకుపోయాయి....

తాతమరణం.... తండ్రి... మానసికంగా దెబ్బతిన్నారు. తాతమ్మపోయింది... నాయినమ్మ పోయింది.....

తన చిన్నప్పుడే అక్కపెళ్లి అయింది...

తల్లి సర్దుకోలేదని... అక్క, బావా జగన్నాధాన్ని వాళ్ల ఊరు తాళ్లరేవు తీసుకు పోయారు...

తమ్ముడు జ్ఞాపకం వచ్చి కన్నీళ్లు తిరిగేవి... హైస్కూల్‌లో జాయిన్ అయ్యాడు...

'ఒకరోజు.... ."రెండోరోజు..

"మూడోరోజు...."

"ఒరేయ్....."....

కోటి కోయిలలు కూశాయా?

కోటి సన్నాయిలు మ్రోగాయా??

కోటి వీణానాదాలు చెవుల సోకాయా..

కోటి మురళీరవాలు హృదిని నిమురు తున్నాయా..

ఎవర్ని...తననే..."ఒరే" అన్నది...

నామన నరశింహారావు.... తన బెంచి మేటు...దార్లో కౌగిలించుకున్నాడు జగన్నాధం...

నీవేనాడు....తటపర్తి...తల్లాప్రగడ...నున్న.... గుఖ్ఖం....కోట....కుంచం...గోకారపు.... శేవాల.... కడమటి....శీలం....పెమ్మాడి...దోవా.... వంకా... గుండబత్తుల.... ఖండవల్లి.... రంగేటి.... దున్నా... శిరోమణి..... జూన్.... రషీదు... ఒకరేవిటి అందరూ తనని...తను అందర్ని....."ఒరే..ఒరే... ఒరే.." అనుకుంటుంటే... ఆకాశంలో మేఘాలపై కూర్చొని ఉయ్యాలలూగుతున్నట్టుంటుంది....

"ఆదో....ఆనందం... అదో పెద్ద రిలీఫ్..."

తనిప్పుడు ఎవరికీ అందనంత స్థానానికి ఎదిగిపోయాడు.... కలెక్టరో....గవర్నరో.... రాయిబారో...మంత్రియో... సినిమానటుడో కాదు....

"సన్యాసి...." సర్వసంగ పరత్యాగి,వాస్తు జ్యోతిష్యపండితుడు, స్త్రీశక్తి ఉపాసకుడు....

మళ్లీ మొదలు... పాతమిత్రులంతా కూడి

"ఏవండీ...ఏవండీ...గురూజీ......
పండిట్జీ....సుఖాలు.....కష్టాలు...దుఃఖాలు.... ఆనందాలు అన్నిThe Wheel of Fate.... The Wheel of Time ప్రకారం జరగాల్సిందే గదా?.......★

నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలతో...
స్వగృహ ఫుడ్స్
Swagruha® Foods
Opp : P.W.D. Grounds, M.G. Road, VIJAYAWADA - 10
Phone : 2475763, Fax : 0866 - 2480200.
Eluru Road (Canara Bank Building).
Near Vijaya Talkies, Vijayawada - 520 002. Ph : 5526263.
10/2, Arundelpet, Guntur - 522 002. Ph : 2235350.
Visit us : www.swagruhafoods.net